క్లుప్తంగా

వెండి బహూకరణ

కుంటాల: మండల కేంద్రంలోని శ్రీ గజ్జలమ్మ ఆలయ దర్వాజా వెండి తొడుగు కోసం తాజా మాజీ సర్పంచ్ దొనికెన సమత వెంకటేశ్ 25 తులాల వెండిని మంగళవారం ఆలయ కమిటీ సభ్యులకు అందించారు. అనంతరం వీరిని సన్మానించారు. ఆలయ కమిటీ సభ్యులు జక్కని గజేందర్, హరిప్రసాద్, సుధాకర్, శంకర్, రమణారావు, రాజేశ్వర్, చరణ్, నాయకులు రమేశ్, గజ్జారాం, అర్చకుడు నగేశ్ తదితరులు పాల్గొన్నారు.

విరాళం అందజేత



విరాళం అందిస్తున్న సభ్యులు

కుంటాల: బాసరలో మున్నూరుకాపు సంఘ వసతిగృహం, నిత్యాన్నదాన సత్రం ఏర్పాటుకు మండలంలోని ఓలాలో గ్రామ మున్నూరు కాపు సంఘం తరఫున మంగళవారం రూ.41వేలను విరాళంగా అందించారు. ఆ సంఘం తాలూకా కన్వీనర్ రోళ్ల రమేశ్, సభ్యులు ప్రదీప్‌కుమార్, వెంకటేశ్, కృష్ణ, చిన్నన్న, సాయన్న మహేందర్, రాజు పాల్గొన్నారు.

చిన్నారులకు అక్షరాభ్యాసం



అక్షరాభ్యాసంలో ఉపాధ్యాయులు, విద్యార్థులు

సోన్: వసంత పంచమిని పురస్కరించుకొని మండలంలోని గంజాల్ ప్రాథమికోన్నత పాఠశాలలో మంగళవారం 11 మంది విద్యార్థులకు అక్షరాభ్యాసం నిర్వహించినట్లు ప్రధానోపాధ్యాయుడు రమేశ్‌బాబు తెలిపారు. అనంతరం విద్యార్థులకు నోట్‌బుక్‌లు, పెన్నులు అందజేశారు. ఉపాధ్యాయులు రత్నమాల, సునీత, ప్రవళిక, అంగన్‌వాడీ టీచర్ సరిత, విద్యార్థుల తల్లిదండ్రులు పాల్గొన్నారు.

మేడారం జాతరకు ప్రత్యేక బస్సులు

నిర్మల్‌టౌన్: రెండేళ్లకోసారి మేడారంలో నిర్వహించే సమ్మక్క సారలమ్మ మహా జాతరకు ప్రత్యేక బస్సులు నడుపుతున్నట్లు ఆర్టీసీ నిర్మల్ డిపో మేనేజర్ ప్రతిమారెడ్డి మంగళవారం తెలిపారు. ఈనెల 18 నుంచి 25వ తేదీ వరకు మందమర్రి నుంచి మేడారం వరకు ఆర్టీసీ బస్సు సౌకర్యం కల్పిస్తున్నట్లు వివరించారు. మందమర్రి నుంచి మొత్తం 65 బస్సులు నడపుతామని పేర్కొన్నారు. అందులో నిర్మల్ డిపో బస్సులు 29 ఉంటాయని వెల్లడించారు. పెద్దలకు రూ.450, పిల్లలకు రూ.240 చార్జి వసూలు చేయనున్నట్లు తెలిపారు.

డీసీసీ అధ్యక్షుడి పూజలు

మామడ: మండలంలోని జగదాంబతండాలో జగదాంబదేవి ఆలయ జాతర నిర్వహించారు. మంగళవారం డీసీసీ అధ్యక్షుడు కూచాడి శ్రీహరిరావు ఆలయంలో ప్రత్యేక పూజలు చేశారు. అంతకుముందు వారికి ఆలయ కమిటీ సభ్యులు ఘనస్వాగతం పలికారు. కార్యక్రమంలో పలువురు భక్తులు రమణారెడ్డి, శ్రీనివాస్‌రెడ్డి, జైసింగ్, వసంత్‌రావు, రఫీ, బాపయ్య ఉన్నారు.

ఓటుహక్కుపై అవగాహన

సారంగపూర్: మండల కేంద్రంలోని బస్టాండ్ ఆవరణలో ఓటుహక్కుపై అధికారులు అవగాహన కల్పించారు. ఈసందర్భంగా తహసీల్దార్ శ్రీదేవి మాట్లాడుతూ 18ఏళ్లు నిండిన ప్రతి ఒక్కరూ ఓటు హక్కు కలిగి ఉండాలని సూచించారు. ఓటును అమ్ముకుంటే అవినీతి రాజ్యమేలుతుందని పేర్కొన్నారు. ఎంఆర్‌ఐ ముంతాజ్, సిబ్బంది, తదితరులు ఉన్నారు.

ఇంపాక్ట్ ఉత్తమ ట్రైనర్‌గా రాజశేఖర్



ప్రశంసాపత్రం అందుకుంటున్న రాజశేఖర్

ఖానాపూర్: మండలంలోని బీర్నంది గ్రామానికి చెందిన అల్పట్ల రాజశేఖర్ ఇంపాక్ట్ ఉత్తమ ట్రైనర్‌గా ఎంపికయ్యాడు. మంగళవారం ఇంపాక్ట్ ఫౌండర్ గంప నాగేశ్వర్‌రావు ఆధ్వర్యంలో సికింద్రాబాద్‌లోని మినర్వా గ్రాండ్ హోటల్‌లో నిర్వహించిన శిక్షణలో 50 మంది పాల్గొనగా రాజశేఖర్‌ను ఉత్తమ ట్రైనర్‌గా గుర్తించారు. నాగేశ్వర్‌రావు, స్ఫూర్తి ఇన్‌చార్జి శ్యాం రాథోడ్, బ్యాచ్ ఇన్‌చార్జి శివకుమార్, మెంటార్లు లక్ష్మణ్, పర్విన్ చేతుల మీదుగా ప్రశంసాపత్రం అందజేశారు.

దెబ్బతిన్న పంటలు పరిశీలన

తానూరు: ఈదురుగాలులతో కురిసిన వర్షానికి తానూరులో దెబ్బతిన్న పంటలను మంగళవారం ఏఈవో సంఘవి పరిశీలించారు. మొక్కజొన్న, పెద్దజొన్న పంటలకు నష్టం వాటిల్లినట్లు ఏఈవో తెలిపారు. నష్టపోయిన రైతుల వివరాలను సేకరించి ఉన్నతాధికారులకు అందిస్తామని పేర్కొన్నారు.

సిద్ధి వినాయకుడి కల్యాణం

- వివిధ ప్రాంతాల నుంచి భారీగా తరలివచ్చిన భక్తులు
- వీధుల గుండా సాగిన రథోత్సవం



స్వామివారి కల్యాణం జరిపిస్తున్న పండితులు



కల్యాణం తిలకిస్తున్న భక్తులు

లక్ష్మణచాంద: మండలంలోని చింతల్‌చాంద గ్రామంలో మంగళవారం వరసిద్ధి వినాయకుడి కల్యాణం మంగళవారం గ్రామస్తులు, ఆలయ కమిటీ ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. ఆలయ 13వ వార్షికోత్సవం పురస్కరించుకొని గ్రామస్తులు ఉదయం పవిత్ర గోదావరి జలాలను ఊరేగింపుగా తీసుకొచ్చి స్వామివారికి అభిషేకం, ప్రత్యేక పూజలు చేశారు. ఆలయ ప్రాంగణంలో వివిధ పుష్పాలతో వేదికను అలంకరించారు. ఆలయ కమిటీ సభ్యులు ముత్యాల తలంబ్రాలు, పట్టువస్త్రాలను మంగళవాయిద్యాల నడుమ ఆలయానికి తీసుకొచ్చారు. మధ్యాహ్నం వేద పండితులు మంత్రోచ్చరణల నడుమ వరసిద్ధి వినాయకుడికి సిద్ధి, బుద్ధితో కల్యాణం జరిపించారు. వేడుకలను తిలకించేందుకు సమీప గ్రామాల ప్రజలు తరలివచ్చారు. సాయంత్రం ఆలయం నుంచి ప్రారంభమైన రథోత్సవం గ్రామంలోని ప్రధాన వీధుల గుండా వెళ్లగా భక్తులు, నిర్మల్ ఎమ్మెల్యే మహేశ్వర్‌రెడ్డి సతీమణి కవితారెడ్డి పాల్గొన్నారు. అంతకుముందు వారు ఆలయంలో ప్రత్యేక పూజలు చేశారు. జాతర సందర్భంగా అన్నదానం చేశారు. భక్తులకు ఇబ్బందులు కల్గకుండా సౌకర్యాలు కల్పించినట్లు ఆలయ కమిటీ సభ్యులు తెలిపారు.



రథోత్సవం వద్ద ఎమ్మెల్యే సతీమణి కవితారెడ్డి

నేడు కోటి కుంకుమార్చన

- బంగల్‌పేట్ రాజశ్యామల ఆలయానికి తరలిరానున్న మహిళలు



కుంకుమార్చనలో పాల్గొన్న భక్తులు

నిర్మల్‌టౌన్: వసంత పంచమిని పురస్కరించుకుని జిల్లా కేంద్రంలోని బంగల్‌పేట్ కాలనీ శివారు రాజశ్యామల ఆలయంలో బుధవారం మధ్యాహ్నం 2 గంటలకు కోటి కుంకుమార్చన కార్యక్రమం నిర్వహిస్తున్నట్లు ఆలయ వ్యవస్థాపకులు శివయోగికష్టారెడ్డి స్వామిజీ తెలిపారు. పట్టణంతోపాటు జిల్లాలోని వివిధ మండలాల నుంచి 11 వేల మంది మహిళలు కుంకుమార్చనలో పాల్గొంటారని పేర్కొన్నారు. ఇప్పటికే 11 వేల మంది మహిళలకు చీరలు పంపిణీ చేశామన్నారు. పేర్లు నమోదు చేసుకున్న మహిళలకే అనుమతి ఉంటుందని.. భక్తులకు రాజశ్యామల పీఠం సభ్యులు పూజా సామగ్రి అందిస్తారని వివరించారు. ఏర్పాట్లు పూర్తి చేశామని.. భక్తులు సకాలంలో హాజరై తమకు కేటాయించిన గ్యాలరీలలో కూర్చోవాలని సూచించారు. మంగళవారం ఆలయంలో కుంకుమార్చన కార్యక్రమాన్ని వేదపండితులు ఘనంగా నిర్వహించారు. పలువురు మహిళలు పాల్గొని పూజలు చేశారు.

మైనర్లకు వాహనాలిస్తే యజమానులపై కేసు



మాట్లాడుతున్న పట్టణ సీఐ రాజారెడ్డి

భైంసాటౌన్: మైనర్లకు వాహనాలిస్తే యజమానులపై కేసులు నమోదు చేస్తామని పట్టణ సీఐ రాజారెడ్డి అన్నారు. పట్టణంలోని సిద్దార్థనగర్‌లో మంగళవారం ఉదయం కమ్యూనిటీ కాంటాక్ట్ కార్యక్రమం నిర్వహించారు. ఈసందర్భంగా సరైన ధ్రువపత్రాలు లేని 127 ద్విచక్రవాహనాలు, మూడు ఆటోలు, కారు స్వాధీనం చేసుకున్నట్లు తెలిపారు. అనంతరం కాలనీవాసులతో మాట్లాడారు. వాహనదారులు విధిగా ట్రాఫిక్ నియమాలు పాటించాలని పేర్కొన్నారు. వాహనదారులు అన్నిపత్రాలు వెంట ఉంచుకోవాలన్నారు. బైక్ నడిపేటప్పుడు విధిగా హెల్మెట్ ధరించాలని సూచించారు. కార్యక్రమంలో ఎస్సైలు ఎండీ గౌసుద్దీన్, శ్రీనివాస్, పలువురు కానిస్టేబుళ్లు ఉన్నారు.

బాబా హుండీ ఆదాయం రూ.4.34లక్షలు

ఖానాపూర్: పట్టణంలోని సాయిబాబా ఆలయ హుండీ ఆదాయాన్ని మంగళవారం లెక్కించగా రూ.4లక్షల 34వేల 920 వచ్చినట్లు ఆలయ కమిటీ అధ్యక్షులు అంకం రాజేందర్ తెలిపారు. హుండీ ద్వారా రూ.1,96,560, లడ్డూ వేలం ద్వారా రూ.50వేలు, కొబ్బరికాయల వేలం ద్వారా రూ.80వేలు, బాబా హారం ద్వారా రూ. 31,720, తైబజార్ ద్వారా రూ.42,640, కల్యాణ కానుకల ద్వారా మరో రూ.34వేలు సమకూరినట్లు పేర్కొన్నారు. కార్యక్రమంలో ప్రదీప్, శేఖరయ్య, కిశోర్, గంగాధర్, అశోక్‌రావు, జితేందర్, రాజేశ్వర్, కృష్ణస్వామి, నవీన్ తదితరులు పాల్గొన్నారు.

యూరియా అధికంగా వినియోగించొద్దు



సోన్: అవగాహన కల్పిస్తున్న ఏఈవో అంబాజీ

సోన్: యూరియాను అధికంగా వినియోగిస్తే భూసారం దెబ్బతిని.. పంటల దిగుబడి తగ్గుతుందని ఏఈవో అంబాజీ రాథోడ్ అన్నారు. మంగళవారం మండలంలోని కూచన్‌పెల్లిలో అధిక యూరియా వినియోగంతో కలిగే అనర్థాలపై రైతులకు అవగాహన కల్పించారు. వ్యవసాయాధికారుల సూచనల మేరకు యూరియాను వాడాలన్నారు. ప్రస్తుతం వరి పంటకు సోకుతున్న మోగి పురుగు నివారణకు కార్టప్‌హైడ్రోక్లోరైడ్ 50 ఎస్పీని 400 గ్రాములు ఎకరాకు పిచికారీ చేయాలని సూచించారు. కార్యక్రమంలో ఎంపీటీసీ రాజేశ్వర్, బండి లింగన్న, అర్జున్ లింగన్న, సాయినాథ్, పెద్దులు, శివారెడ్డి, సాయన్న, రాజేశ్వర్ పాల్గొన్నారు.

కుంటాల: వరిసాగులో అధిక దిగుబడులు సాధించేందుకు రైతులు సస్యరక్షణ చర్యలు చేపట్టాలని ముధోల్ ఏరువాక శాస్త్రవేత్త కార్తీక్ పేర్కొన్నారు. మంగళవారం మండలంలోని అంబకంటి, విఠాపూర్, ఓలా, సూర్యాపూర్ గ్రామాల రైతులకు వరిసాగుపై అవగాహన కల్పించారు. వరిలో మొగి పురుగు (కాండంతొలుచు) నివారణకు కార్బస్ హైడ్రోక్లోరైడ్ 4జీ గుళికలు ఎకరాకు ఎనిమిది కిలోలను నాటేసిన 40 రోజుల్లో పొలంలో చల్లాలని కోరారు. ట్లాండాసెలోట్రిన్ 5మి.లీ నీటిలో కలిపి పిచికారీ చేయాలని సూచించారు. ఏవో సోమలింగారెడ్డి, ఏఈవోలు శ్రీధర్, మహేశ్, గణేశ్, ప్రగతి తదితరులు ఉన్నారు

ఎరువుల వినియోగంపై అవగాహన

ఖానాపూర్: మండలంలోని బావాపూర్ (ఆర్) గ్రామంలో మంగళవారం భాస్వరం ఎరువుల వినియోగంపై రైతులకు డ్రీమ్ సొసైటీ ఆధ్వర్యంలో అవగాహన కల్పించారు. దశాబ్దాలుగా మన నేలల్లో భాస్వరం ఎరువుల వినియోగం గణనీయంగా పెరిగిందన్నారు. భాస్వరంతో కలిగే నష్టాలను రైతులకు వివరించారు. చిన్నయ్య, రాందాస్ ఉన్నారు.

విద్యార్థులు ప్రణాళికతో చదవాలి



విద్యార్థులతో మాట్లాడుతున్న ఆర్‌జేడీ సత్యనారాయణ

భైంసారూరల్: పదో తరగతి విద్యార్థులు ప్రణాళికతో చదువుతూ వార్షిక పరీక్షలకు సన్నద్ధం కావాలని వరంగల్ ఆర్‌జేడీ సత్యనారాయణ అన్నారు. మండలంలోని వానల్‌పాడ్‌లోని ప్రభుత్వ ఉన్నత పాఠశాలను మంగళవారం తనిఖీ చేశారు. పదో తరగతి సిలబస్, ప్రత్యేక తరగతుల వివరాలను అడిగి తెలుసుకున్నారు. ఈసందర్భంగా వారు పరీక్షలపై సలహాలు, సూచనలు అందించారు. వెనుకబడిన విద్యార్థులపై దృష్టి సారించి.. వందశాతం ఉత్తీర్ణత సాధించేలా చూడాలని ఉపాధ్యాయులకు సూచించారు. ఆయన వెంట ఉపాధ్యాయులు గంగాధర్, గణపతి తదితరులు ఉన్నారు.

డ్రెయినేజీ సమస్యలు పరిష్కరిస్తాం



డ్రెయినేజీ పరిశీలిస్తున్న చైర్మన్ ఈశ్వర్

నిర్మల్‌టౌన్: పట్టణంలో డ్రెయినేజీ సమస్యలను పరిష్కరిస్తామని మున్సిపల్ చైర్మన్ ఈశ్వర్ అన్నారు. మంగళవారం రాంనగర్ కాలనీలో చైర్మన్ పర్యటించారు. శివాలయం వెనుక డ్రెయినేజీ సమస్య పరిష్కరించాలని స్థానికులు కోరారు. స్పందించిన చైర్మన్ తక్షణమే సమస్యను పరిష్కరించాలని కమిషనర్ రాజుకు సూచించారు. కౌన్సిలర్ తారక వాణి రఘువీర్, సిబ్బంది ఉన్నారు.

కేంద్ర ప్రభుత్వ పథకాలను వివరించాలి

లోకేశ్వరం: కేంద్రంలోని బీజేపీ ప్రభుత్వం ప్రవేశపెట్టిన సంక్షేమ పథకాలను గ్రామాల్లోని ప్రజలకు వివరించాలని భైంసా మార్కెట్ కమిటీ మాజీ చైర్మన్ రాజేశ్‌బాబు పోలింగ్ బూత్ కమిటీ సభ్యులకు సూచించారు. మంగళవారం మండల కేంద్రంలో గావ్‌చలో అభియాన్ కార్యక్రమం నిర్వహించారు. ఓటరు జాబితాపై సమీక్ష, సరళ్ యాప్‌ను డౌన్లోడ్ చేయించడం వంటి కార్యక్రమాలు నిర్వహించాలని పేర్కొన్నారు. అన్ని వర్గాల ప్రజలు, స్వయం సహాయక సంఘాల సభ్యులను కలిసి పథకాలను వివరించాలని అన్నారు. రమేశ్, సుమన్‌కుమార్, రాజశేఖర్, చిన్నారావు తదితరులు ఉన్నారు.

అన్నపూర్ణాదేవికి ఒడిబియ్యం

ఖానాపూర్: పట్టణంలోని శ్రీరాంనగర్ కాలనీలో అన్నపూర్ణ మహాదేవాలయంలో మంగళవారం శ్రీశైవక్షేత్ర వనితాశక్తి ఆధ్వర్యంలో అన్నపూర్ణాదేవికి భక్తులు ఒడిబియ్యం పోశారు. మన అమ్మకు మనసారా మన సారెలో భాగంగా అర్చకులు నిమ్మగడ్డ సుధాకర్‌శర్మ పూజలు చేసి అమ్మవారికి చీర సారె సమర్పించారు. జితేందర్, మాధవి, సరిత, గీతారాణి, రాధిక, అన్నపూర్ణ, మానస, స్రవంతి, వరలక్ష్మి ఉన్నారు.

కాంగ్రెస్‌లో చేరిక

లోకేశ్వరం: మండలంలోని గడ్‌చాంద గ్రామానికి చెందిన బీఆర్‌ఎస్ నాయకులు సుధాకర్, 10 మంది కార్యకర్తలు మంగళవారం భైంసాలోని పార్టీ కార్యాలయంలో మాజీ ఎమ్మెల్యే నారాయణ్‌రావు పటేల్ సమక్షంలో కాంగ్రెస్‌లో చేరారు. కాంగ్రెస్ బలోపేతం కోసం పని చేయాలని ఆయన కార్యకర్తలకు సూచించారు. కాంగ్రెస్ మండలాధ్యక్షుడు గడ్డం సుదర్శన్‌రెడ్డి, నర్సింగ్‌రావు, సుధీర్‌రెడ్డి తదితరులు ఉన్నారు.

విద్యార్థులకు ప్రోత్సాహక బహుమతులు అందజేత

కుభీర్: మండల కేంద్రంలోని జెడ్పీ ఉన్నత పాఠశాలకు చెందిన ముగ్గురు విద్యార్థులు ఇటీవల చెకుముఖి పోటీల్లో రాష్ట్రస్థాయిలో ఆరోస్థానంలో నిలిచారు. స్థానిక తెలంగాణ గ్రామీణబ్యాంకు మేనేజర్ జయవర్ధన్‌రెడ్డి, రికవరీ ఆఫీసర్ హన్మాండ్లు, విద్యార్థులు అక్షయ, పవన్, ధనుశ్రీలకు రూ.ఐదు వేల విలువైన పుస్తకాలు, రూ.రెండు వేల నగదు చొప్పున అందజేశారు. హెచ్‌ఎం సాయన్న తదితరులు పాల్గొన్నారు.

పాఠశాలకు ఆటవస్తువులు పంపిణీ



వస్తువులు అందిస్తున్న సభ్యులు

పెంబి: మండలంలోని నాగాపూర్ ప్రభుత్వ ప్రాథమిక పాఠశాలలో విద్యార్థులకు సెంటర్ ఫర్ రూరల్ డెవలప్‌మెంట్ (సీఆర్‌డీ) ఆధ్వర్యంలో మంగళవారం ఆట వస్తువులు పంపిణీ చేశారు. సంస్థ మేనేజర్ శ్రీనివాస్ మాట్లాడుతూ విద్యార్థులు చదువుతోపాటు ఆటలు ఆడాలనే ఉద్దేశంతో ఆట పరికరాలు అందించినట్లు పేర్కొన్నారు. ప్రధానోపాధ్యాయులు శ్రీప్రియ, ఉపాధ్యాయులు రజిత, కార్యదర్శి అనూష, అంగన్‌వాడీ టీచర్ సంపూర్ణ ఉన్నారు.

'కాళేశ్వరంపై బీఆర్‌ఎస్‌తో కాంగ్రెస్ కుమ్మక్కు'

ఖానాపూర్: ఎన్నికల వేళ కాళేశ్వరం ప్రాజెక్టు అక్రమాలపై చర్యలు తీసుకుంటామని ప్రగల్భాలు పలికిన కాంగ్రెస్.. అధికారంలోకి వచ్చాక సీబీఐతో విచారణ చేయించకుండా బీఆర్‌ఎస్‌తో కుమ్మక్కై జ్యుడీషియల్ విచారణ పేరిట కాలయాపన చేస్తుందని బీజేపీ విజయసంకల్ప యాత్ర కుమురం భీం క్లస్టర్ సహ ప్రముఖ్ రావుల రాంనాథ్ అన్నారు. మంగళవారం పట్టణంలోని ఆర్‌అండ్‌బీ విశ్రాంతి భవనంలో విలేకరులతో మాట్లాడారు. లోక్‌సభ ఎన్నికల వేళ ప్రజల దృష్టి మళ్లించేందుకు కాంగ్రెస్ మేడిగడ్డ సందర్శన పేరిట, బీఆర్‌ఎస్ నాయకులు నల్లగొండ సభ పేరిట నాటకాలు ఆడుతున్నారని పేర్కొన్నారు. రాష్ట్రంలో 12 ఎంపీ సీట్లు సాధించడమే లక్ష్యంగా విజయ సంకల్ప భేరి యాత్ర చేపట్టినట్లు పేర్కొన్నారు. ఆదిలాబాద్, నిజామాబాద్, పెద్దపల్లి పార్లమెంట్ పరిధిలో సంకల్ప యాత్ర ఈనెల 20న ప్రారంభం అవుతుందని పేర్కొన్నారు. సమావేశంలో సంతోశ్, రవీందర్‌రెడ్డి, మల్లయ్య, గోపాల్‌రెడ్డి, రాజేశ్వర్, సుదాకర్, రుస్తుం, తదితరులు పాల్గొన్నారు.

అలేఖ్య కుటుంబానికి పరామర్శ

ఖానాపూర్: పోలీసుల నిర్లక్ష్యంతోనే ప్రేమోన్మాది చేతిలో అలేఖ్య హత్యకు గురైందని సీపీఎం జిల్లా కార్యదర్శి వర్గ సభ్యుడు దుర్గం నూతన్‌కుమార్ అన్నారు. మంగళవారం పట్టణంలోని అంబేద్కర్‌నగర్ కాలనీలోని అలేఖ్య కుటుంబాన్ని సీపీఎం జిల్లా కమిటీ సభ్యులు పరామర్శించారు. నిందితుడు గతంలో వేధించినప్పుడు ఫిర్యాదు చేస్తే పోలీసులు రాజీ కుదుర్చకుండా చర్యలు తీసుకొని ఉంటే ఈ హత్య జరిగేది కాదన్నారు. ప్రభుత్వం రూ.25 లక్షల ఎక్స్‌గ్రేషియా చెల్లించి కుటుంబంలో ఒకరికి ఉద్యోగం ఇవ్వాలని కోరారు. ఫాస్ట్‌ట్రాక్ కోర్టు ద్వారా కేసును విచారణ జరిపి నిందితుడికి కఠినశిక్ష పడేలా చూడాలన్నారు. కార్యక్రమంలో బొమ్మెన సురేశ్, సుంచుల నారాయణ, మీనుగు కమల, తదితరులు ఉన్నారు.

రూ.50 లక్షలు అందించాలి..

నిందితుడిని రాష్ట్ర ప్రభుత్వం కఠినంగా శిక్షించాలని ఎంసీపీఐ(యూ) జిల్లా సహాయ కార్యదర్శులు పీటర్, అరుణక్క డిమాండ్ చేశారు. మంగళవారం పట్టణంలోని అంబేద్కర్‌నగర్ కాలనీలో అలేఖ్య కుటుంబసభ్యులను పరామర్శించారు. బాధిత కుటుంబానికి రూ.50 లక్షలు అందించాలని ప్రభుత్వాన్ని కోరారు. సురేందర్, మహమూద్‌ఖాన్, భవాని, తదితరులు ఉన్నారు.

సంక్షిప్త వార్తలు

సన్మానం

తానూరు: నిజామాబాద్ జిల్లాకు బదిలీపై వెళ్తున్న తానూరు ఎంపీడీవో శ్రీనివాస్‌రావ్‌ను మంగళవారం మండల పరిషత్ కార్యాలయంలో సన్మానించారు. వారు అందించిన సేవలను గుర్తు చేశారు. కార్యక్రమంలో సూపరింటెండెంట్ వేణుగోపాల్, ఎంపీవో మోహన్‌సింగ్, ఈజీఎస్ ఏపీవో గంగాధర్, పంచాయతీ కార్యదర్శులు, ఈజీఎస్ సిబ్బంది పాల్గొన్నారు.

వివేకంతో కూడిన విద్యనందించాలి

కుంటాల: విద్యార్థులకు వివేకంతో కూడిన విద్య అందించాలని వ్యక్తిత్వ వికాస నిపుణులు నార్లపురం రవీందర్ పేర్కొన్నారు. మంగళవారం మండలంలోని ఓలా గ్రామంలో గంధె శంకర్ స్మారకార్థం ఉన్నత, ఉర్దూ మీడియం ఉన్నత పాఠశాలల్లో విద్య సమాజహిత సాధన కావాలి.. విద్య ప్రయోగాత్మకమైన జ్ఞానాన్ని అందించే ప్రక్రియ వివరించారు. ఉత్తమ ఫలితాల దిశగా ఉపాధ్యాయులు పనిచేయాలని పేర్కొన్నారు. కార్యక్రమంలో నిర్మల హృదయ సేవా సంస్థ అధ్యక్షులు నాయుడి రమేశ్, హెచ్‌ఎం లక్ష్మణ్, ఇన్‌చార్జి హెచ్‌ఎం ఎతేశొద్దీన్ తదితరులు పాల్గొన్నారు.

గజ్జలమ్మ దీక్షలు స్వీకరణ

కుంటాల: కుంటాల ఇలవేల్పు శ్రీ గజ్జలమ్మ దేవి ఆలయ వార్షికోత్సవం ఈనెల 21 నుంచి 23 వరకు నిర్వహించ నున్నారు. అమ్మవారి సేవలో పాల్గొనేందుకు పలువురు కుంటాల భక్తులు మంగళవారం గజ్జలమ్మ దీక్షలను స్వీకరించారు. వీరికి గురుస్వామి జక్కని గజేందర్ మాలాధారణ చేశారు. కార్యక్రమంలో ఆలయ కమిటీ సభ్యులు మాజీ సర్పంచ్ సమత, అర్చకుడు నగేశ్, గజ్జరాం, సుధాకర్, హరిప్రసాద్, వెంకటేశ్, శంకర్, రాజేశ్వర్, రమణారావు, వీడీసీ గజ్జారాం, రవి, శివన్న తదితరులు పాల్గొన్నారు.

ఇన్‌చార్జి ఎంపీవో పర్యటన



సన్మానిస్తున్న నాయకులు

కడెం: ఇన్‌చార్జి ఎంపీవోగా బాధ్యతలు స్వీకరించిన పెంబి ఎంపీవో రత్నాకర్‌రావు మంగళవారం మండలంలోని నచ్చన్‌ఎల్లాపూర్ గ్రామంలో పర్యటించారు. రికార్డులు పరిశీలించి పారిశుధ్య సమస్యలు తలెత్తకుండా చూడాలని సిబ్బందికి సూచనలు చేశారు. ఎంపీవోను మాజీ సర్పంచ్ బొడ్డు గంగన్న, కార్యదర్శి రమాదేవి శాలువాతో సన్మానించారు. కిషన్‌నాయక్ , రాజేశ్, సతీశ్, లింగన్న తదితరులు పాల్గొన్నారు.

అడవిపందుల దాడిలో పంట ధ్వంసం

కుంటాల: మండలంలోని అంబకంటి గ్రామంలో రాథోడ్ విమల అనే రైతుకు చెందిన మొక్కజొన్న పంటను మంగళవారం అడవి పందులు ధ్వంసం చేశాయి. తనకున్న రెండెకరాల్లో సాగు చేసిన మొక్కజొన్న పంటపై దాడి చేసి ఎకరం వరకు నష్టపరిచాయి. సుమారు రూ.80వేల వరకు నష్టం వాటిల్లిందని.. ప్రభుత్వం పరిహారం ఇచ్చి ఆదుకోవాలని బాధితురాలు వేడుకుంది.

ఆదర్శ పాఠశాల విద్యార్థి ప్రతిభ



విద్యార్థి గజానంద్‌కు బహుమతి అందిస్తున్న డీఈవో రవీందర్‌రెడ్డి

కుంటాల: నిర్మల్‌లోని సోఫీనగర్ గురుకులంలో జిల్లాలోని ప్రభుత్వ పాఠశాలల విద్యార్థులకు మంగళవారం స్పెల్ వైజార్డ్ డ్రామా కాంపిటీషన్ పోటీలు నిర్వహించారు. ఇందులో కుంటాల ఆదర్శ పాఠశాలలో పదో తరగతి చదువుతున్న గజానంద్ అనే విద్యార్థి ప్రతిభ కనబరిచి ప్రథమ స్థానంలో నిలిచాడు. డీఈవో రవీందర్‌రెడ్డి విద్యార్థికి బహుమతి అందజేశారు. విద్యార్థిని ప్రిన్సిపాల్ శ్రీనివాస్‌ప్రసాద్ అభినందించారు.

పార్కింగ్‌తో పరేషాన్





జిల్లాకేంద్రంలోని పాతబస్టాండ్‌లో దుకాణ సముదాయాల ఎదుట ఏర్పాటు చేసిన సెంట్రల్ పార్కింగ్‌తో ప్రజలు రాకపోకలు సాగించేందుకు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారు. ఉదయం, సాయంత్రం ట్రాఫిక్ ఎక్కువగా ఉండడంతో వాహనదారులు దుకాణాల ముందే రోడ్డుపై పార్కింగ్ చేస్తున్నారు. ట్రాఫిక్ పోలీసులు స్పందించి ప్రజలకు ఇబ్బంది కల్గకుండా చర్యలు తీసుకోవాలని కోరుతున్నారు. – సాక్షి ఫొటోగ్రాఫర్, నిర్మల్